సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

హత్నూర, జూన్ 20 : ప్రభుత్వం మంజూరుచేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి బాధిత కుటుంబీకులకు అందజేశారు. హత్నూర మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన బక్కని కవితకు మంజూరైన రూ.28 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. నాయకులు మల్లేశం, గౌరీశంకర్ పాల్గొన్నారు.

కల్హేర్‌లో..

కల్హేర్, జూన్ 20 : మండలంలోని పోమ్యానాయక్‌తండాకు చెందిన కేతావత్ రమేశ్ దవాఖాన ఖర్చులకు మంజూరైన రూ. 85 వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కును ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య వైద్య ఖర్చులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో దోహదపడుతున్నట్లు పేర్కొన్నారు. దీన్ని ప్రజలు సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, లక్ష్మణ్ నాయక్, వెంకట్‌నాయక్, రాంసింగ్ ఉన్నారు.

కల్హేర్ : లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

భూ భారతిలో అసైన్డ్ భూములు చేర్చాలి

వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకట్

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 20 : తెలంగాణలో పేదలకు నిలువ నీడ లేదని, రైతులు, కూలీలకు శ్రమ తగ్గడం లేదని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకట్ ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పేదల ఇండ్లు, ఇళ్ల స్థలాలు అసైన్డ్ భూముల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. అంతకుముందు పీఆర్‌పల్లి చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దేశంతో కాకుండా ప్రపంచంతో పోటీ పడతామని అందాల పోటీలు నిర్వహించామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో 50 శాతం కుటుంబాలకు సెంటు భూమి కూడా లేదన్నారు. రాష్ట్రంలో కోటిన్నర ఎకరాల సాగు భూములు ఉన్నాయని, అందులో కేవలం 5 శాతం ఉన్న ధనవంతుల చేతుల్లో సగం భూములు ఉన్నాయని తెలిపారు. సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రామచంద్రం, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింహులు, షబానా కుమార్, రాజు, ప్రభాకర్, మొగులయ్య, అర్జున్ పాల్గొన్నారు.

హరితహారం చెట్లపై గొడ్డలివేటు

మనూరు, జూన్ 20 : మండల పరిధిలోని మాయికోడ్‌లో రోడ్డు పక్కన బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. నేడు అవి పెరిగి చెట్లుగా మారాయి. విద్యుత్‌స్తంభాలకు చెట్లు అడ్డుగా ఉన్నాయని అధికారులు నరికించారు. రోడ్డుకు ఇరుపక్కలా చెట్లు ప్రకృతి అందాలతో కనిపిస్తుంటే నరికి వేయడం ఏమిటని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

రోడ్డు పక్కన ఉన్న చెట్ల నరికివేత

చట్టాలపై మహిళలకు అవగాహన కల్పించాలి

సంగారెడ్డి, జూన్ 20 : న్యాయం కోసం భరోసా కేంద్రానికి వచ్చే బాధిత మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించాలని జిల్లా న్యాసేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య సూచించారు. శుక్రవారం పట్టణంలోని భరోసా కేంద్రంలో న్యాయ అవగాహన సదుస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ బాధితులకు అందిస్తున్న సేవలు మెరుగ్గా ఉండాలని, భరోసా కేంద్రం ఆవరణలో ఎలాంటి అపరిశుభ్రం లేకుండా పరిశుభ్రం చేయాలన్నారు. మహిళలకు సంబంధించిన కేసులను త్వరగా పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి సౌజన్య

న్యాయ సేవలు పొందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని బాధితులకు న్యాయమూర్తి సౌజన్య సూచించారు.

జిల్లాలో మాదక ద్రవ్యాల ఉనికి లేకుండా చేయాలి

అదనపు ఎస్పీ సంజీవ్‌రావు

సంగారెడ్డి, జూన్ 20 : జిల్లాలో రోజురోజుకూ పెరిగిపోతున్న మాదక ద్రవ్యాల అనవాల్లు లేకుండా చేయాలని, అన్ని ప్రభుత్వ శాఖలు కలిసి వస్తే డ్రగ్స్‌ను పూర్తిగా నిర్వీర్యం చేయొచ్చని అదనపు ఎస్పీ సంజీవ్‌రావ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో ప్రభుత్వశాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడారు. జూన్ 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా 20-26 తేదీల్లో వారోత్సవాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆర్డీవో రవీందర్‌రెడ్డి, విద్యాధికారి వేంకటేశ్వర్లు, ఎస్-న్యాబ్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్‌రావు, ఎక్సైజ్ ఎస్సైలు, ఉద్యానవనశాఖ, మున్సిపల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అదనపు ఎస్పీ

తహసీల్ భవనం పెండింగ్ అద్దె బిల్లులు చెల్లింపు

సిర్గాపూర్, జూన్ 20 : తహసీల్ కార్యాలయం భవనం పెండింగ్ అద్దె బిల్లులు యజమానికి చెల్లించినట్లు తహసీల్దార్ హేమంత్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఈమేరకు ఖేడ్‌లోఎమ్మెల్యే సంజీవరెడ్డి చేతుల మీదుగా రూ. 4,36,000 చెక్కును అందజేసినట్లు చెప్పారు. కొన్నేండ్లుగా బిల్లులు రాకపోవడంతో ఇంటి యజమాని గత నెలలో ఆఫీసుకు తాళం వేసిన విషయం విదితమే. దీంతో ఎమ్మెల్యే, ఖేడ్ ఆర్డీవో చొరవతో పెండింగ్ బిల్లులు మంజూరయ్యాయని తహసీల్దార్ తెలిపారు. ఇందులో మాజీ సర్పంచ్ జంగం స్వప్న శంకరయ్యస్వామి, నాయకులు ఉన్నారు.

తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రుల చెంతకు

జిన్నారం, జూన్ 20 : రెండేండ్ల బాలుడు తప్పిపోయిన కొన్ని గంటల వ్యవధిలోనే పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. సీఐ రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక మల్లన్న గుడి సమీపంలో రెండేండ్ల బాలుడు తప్పిపోయాడు. బాలుడిని గమనించిన సంఘ సేవకులు ఆనంద్ కృష్ణారెడ్డి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సోషల్ మీడియా గ్రూపుల్లో బాబు ఫొటో పోస్ట్ చేయగా, సమాచారం తల్లిదండ్రుల వరకు చేరింది. సంఘ సేవకులు ఆనంద్ కృష్ణారెడ్డి సహాయంతో బాబును సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా బాబు తల్లిదండ్రులు పోలీసులకు, ఆనంద్ కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న సంఘసేవకులు ఆనంద్ కృష్ణారెడ్డి

వరల్డ్ యూనివర్సిటీ ర్యాకింగ్‌లో ఐఐటీహెచ్‌కు 664వ ర్యాంక్

కంది, జూన్ 20 : క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్‌లో ఐఐటీ హైదరాబాద్ 664వ ర్యాంక్‌ను సాధించింది. ప్రపంచ విద్యాసంస్థల్లో ఐఐటీ హైదరాబాద్ టాప్ 10లో నిలిచిందని ఐఐటీహెచ్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీఎస్ మూర్తి శుక్రవారం తెలిపారు. ఐఐటీహెచ్‌కు ప్రపంచ స్థాయిలో ర్యాంక్ దక్కడంపై చాలా గర్వంగా ఉందన్నారు. గతేడాది ఉన్న 681-690 ర్యాంక్ స్థానం నుంచి 664 ర్యాంక్‌కు వచ్చిందన్నారు. ఈ మెరుగుదల అంతర్-విభాగ పరిశోధనలపై బలమైన దృష్టిని ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు. అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థుల సమిష్టి కృషి వల్లే ఈ ర్యాంక్ సాధ్యమైందన్నారు. మూడేళ్లుగా ఐఐటీహెచ్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్‌లో మెరుగైన స్థానంలో నిలుస్తుందని తెలిపారు.

ఆర్టీసీ బస్సులు లేక విద్యార్థులకు ఇబ్బందులు

రామచంద్రాపురం, జూన్ 20 : ఆర్టీసీ బస్సులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని నాయకులు శంషాబాద్ రాజు, రాంబాబుగౌడ్ అన్నారు. శుక్రవారం హెచ్‌సీయూ డిపో మేనేజర్ మురళీధర్ రెడ్డిని కలిసి తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో బస్సుల సమస్యను వివరించి వినతిపత్రం అందజేశారు. పటాన్‌చెరు నుంచి పాటి, వెలిమెల, ఈదులనాగులపల్లి, కొల్లూర్, ఉస్మాన్‌నగర్, తెల్లాపూర్ మీదుగా లింగంపల్లి వరకు, లింగంపల్లి నుంచి ఆయా గ్రామాల మీదుగా పటాన్‌చెరు వరకు ఆర్టీసీ బస్సు సర్వీసులను నడపాలని డీఎం దృష్టికి తీసుకువెళ్లారు.

జిల్లాలో రూ.298.43 కోట్ల భరోసా నిధులు జమ

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 20 : రైతు భరోసా పథకం కింద ఇప్పటి వరకు జిల్లాలోని 3,12,879 మంది రైతుల ఖాతాల్లో రూ.29 8.43 కోట్ల నిధులు జమ అయ్యాయని కలెక్టర్ ప్రావీణ్య శుక్రవారం తెలిపారు. వానకాలం-2025 సీజన్‌కు సంబంధించి పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేస్తుందన్నారు. ఈ నెల 16న రెండెకరాల లోపు వ్యవసాయ భూమి కలిగిన 2,18,180 మంది రైతుల ఖాతాల్లో ఎకరాకు రూ.6 వేల చొప్పున రూ.116.32 కోట్ల పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసిందని గుర్తు చేశారు. 17న మూడేకరాల వరకు భూమి ఉన్న 74,894 మంది రైతుల ఖాతాల్లో రూ.128.65 కోట్ల నిధులు జమ కాగా, 18, 19, 20వ తేదీల్లో ఐదెకరాల లోపు సాగు భూమి కలిగిన 19,805 మంది రైతుల ఖాతాల్లో రూ.53.46 కోట్ల నిధులు జమ చేసిందన్నారు. ఐదు రోజుల వ్యవధిలో మొత్తంగా జిల్లాలో 3,12,879 మంది రైతుల ఖాతాల్లో రూ.298.43 కోట్ల నిధులు జమ అయ్యాయని కలెక్టర్ వెల్లడించారు.

నేడు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహాధర్నా

సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఆదర్శరెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్

పటాన్‌చెరు, జూన్ 20 : రాష్ట్ర ప్రభుత్వం రైతు బంధు నిధులు వెంటనే విడుదల చేయాలని మహాధర్నా నిర్వహిస్తున్నామని పటాన్‌చెరు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఆదర్శరెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం పటాన్‌చెరులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పటాన్‌చెరు నియోజకవర్గం రైతులకు ప్రభుత్వం వెంటనే రైతు బంధు నిధులు వెంటనే విడుదల చేయాలని మండల కేంద్రమైన జిన్నారంలో అంబేద్కర్ సర్కిల్‌లో ఉదయం మహాధర్నా నిర్వహిస్తామన్నాని తెలిపారు. జిన్నారంలో నిర్వహించే మహా ధర్నాకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుతో పాటు ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, మాజీ ప్రొటం చైర్మన్ భూపాల్‌రెడ్డి, హాజరు కానున్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో పటాన్‌చెరు, రామచంద్రపురం, అమీన్‌పూర్, జిన్నారం మండలాలకు చెందిన సుమారు 42,302 ఎకరాల సాగు భూమి ఉన్న రైతులకు ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు, రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

బీఆర్ఎస్ ధర్నాను విజయవంతం చేయాలి

సంగారెడ్డి, జూన్ 20 : పటాన్‌చెరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల రైతులకు పూర్తిస్థాయిలో రైతు భరోసా నిధులను ప్రభుత్వం భేషరతుగా విడుదల చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రకటనలు విడుదల చేస్తూ జిల్లా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పటాన్‌చెరుకు తరలిరావాలని, ఈ ధర్నా జిన్నారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా ప్రాంగణంలో ఉదయం 9.30లకు ధర్నా ప్రారంభమవుతుందని తెలిపారు. కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

సిర్గాపూర్, జూన్ 20 : విద్యార్థులు చదువుతో పాటు ఆట,పోటీల్లో బాగా రాణించాలని ఎంఈవో నాగారం శ్రీనివాస్ అన్నారు. సిర్గాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన స్పోర్ట్స్ జెర్సీలను ఆయన ఆవిష్కరించారు. పాఠశాలల్లో క్రీడల కోసం ప్రత్యేక పీరియడ్ సమయాన్ని కేటాయిస్తున్నామన్నారు. ఇన్‌చార్జి హెచ్ఎం లక్ష్మణ్, ఫిజికల్ డైరెక్టర్ సంతోశ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

స్పోర్ట్స్ జెర్సీలను ఆవిష్కరిస్తున్న ఎంఈవో

దోమల నివారణపై అవగాహన

రామచంద్రాపురం,జూన్ 20 : దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి శుక్రవారం జీహెచ్ఎంసీ ఎంటమాలజీ శాఖ నేతృత్వంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆర్సీపురం జడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన ఈ అవగాహన కార్యక్రమానికి కార్పొరేటర్ పుష్పాన గేశ్, ఉపకమిషనర్ సురేశ్, డాక్టర్ కల్పన హాజరై విద్యార్థులకు దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. దోమలను అరికట్టేందుకు విద్యార్థులు వారి ఇండ్లల్లో శుభ్రత చర్యలు పాటించే విధంగా దోమలతో వచ్చే వ్యాధుల పట్ల వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎం ఈవో పీపీరాథోడ్, ఏఎంవోహెచ్ విజయ మోహన్, ఎస్ఎస్ పవన్, ఎంటమాలజీ ఏఈ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

బంగారం, నగదు చోరీ

అందోల్, జూన్ 20 : బస్టాప్‌లో బస్సు కోసం నిలబడిన మహిళ వద్ద నుంచి బంగారం, నగదును ఎత్తుకెళ్లారు గుర్తుతెలియని దుండగులు. జరిగిన విషయాన్ని గుర్తించిన మహిళ జోగిపేట పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చోరీకి సంబంధించి జోగిపేట ఎస్సై పాండు తెలిపిన వివరాలు.. వట్‌పల్లి మండలం గొర్రెకల్‌కు చెందిన భార్గవి పనిని మిత్తం శుక్రవారం జోగిపేటకు వచ్చింది. తిరిగి వెళ్లేందుకు వట్‌పల్లి బస్సు కోసం బస్టాప్‌లో నిలబడింది. ఇంతలో బస్సు రావడంతో బస్సు ఎక్కేందుకు వెళ్తున్న క్రమంలో గుర్తుతెలియని వ్యక్తులు చేతిలోఉన్న పర్సును దొంగిలించారు. పర్సులో రూ. 3 లక్షలు విలువచేసే 3 తులాల నల్లపూసలదండ, రూ. 13 వేల నగదు ఉందని జోగిపేట పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తులో ఉంది.

గంజాయి తరలిస్తున్న నిందితుడికి రిమాండ్

మునిపల్లి, జూన్ 20 : ఆటోలో అక్రమంగా గంజాయి తరలిస్తూ ఓ వ్యక్తి పట్టుబడిన సంఘటన మండలంలోని కంకోల్ టోల్‌ప్లాజా వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ గాంధీ నాయక్ మాట్లాడుతూ అక్రమంగా గంజాయి తరలించే వారు ఎవరైనా సరే చర్యలు తప్పవని హెచ్చరించారు. సఫీ అలీ అనే వ్యక్తి బీదర్ నుంచి హైదరాబాద్‌కు ఆటోలో ఎండు గంజాయిని తీసుకువచ్చి హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో అమ్ముతున్నట్లు సమాచారం మేరకు కంకోల్ టోల్‌ప్లాజా వద్ద తనిఖీలు నిర్వహించాం. 380 గ్రాములు ఎండు గంజాయిని తరలిస్తున్న నిందితుడిని అదుపులోకి తీసుకొని, రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

కంకోల్ టోల్‌గేట్ వద అదుపులోకి తీసుకున్న పోలీసులు

పుడ్ పాయిజన్ కేసులు రాకుండా చూసుకోవాలి

అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

సంగారెడ్డి, జూన్ 20 : పట్టణంలోని శుక్రవారం బీసీ స్టడీ సర్కిల్‌లో బీసీ వెల్ఫేర్ అధికారి జగదీష్ ఆధ్వర్యంలో వసతిగృహాల్లో విధులు నిర్వహిస్తున్న వంటవారు, కామాటిలకు పుడ్ పాయిజన్‌పై అవహన కల్పిస్తూ శిక్షణ కార్యమాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిక్షణకు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ, పుడ్ సెఫ్టీశాఖ, హెల్త్ అధికారుల సంయుక్త శిక్షణలో మాట్లాడారు. నాణ్యమైన ఆహారం హాస్టల్ విద్యార్థులకు అందించాలని, వంటవారు, కామాటిలకు సూచించారు. శిక్షణలో పాల్గొన్న వారందరికీ పుడ్ సెఫ్టీ శిక్షణ సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. ముఖ్యంగా వండిన పదార్థాలను 4 గంటల లోపు వినియోగించుకోవాలని, లేకుంటే దోమలు, ఈగలు వాలితే పుడ్ పాయిజన్ అయ్యే ప్రమాదం పొంచి ఉంటుందన్నారు. దీంతో డెంగీ, మలేరియా వ్యాధులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వసతిగృహాల అధికారులకు సూచించారు. ఈ శిక్షణలో పుడ్ సెఫ్టీ అధికారి అమృత, మెడికల్ అండ్ హెల్త్ అధికారి శ్రీనివాస్, అధికారులు రాజేశ్వర్, మంగమ్మ, ఆర్‌సీవో గౌతమ్, జేపీ గురుకుల పాఠశాలలు, అమరజ్యోతి, భాగ్యలక్ష్మితో పాటు వసతిగృహ సంక్షేమాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

జహీరాబాద్, జూన్ 20 : అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని చిరాగ్‌పల్లి పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం ఉదయం పోలీస్‌స్టేషన్ పరిధిలోని తెలంగాణ-కర్ణాటక సరిహద్దు ప్రాంతంలోని ఆర్‌టీఏ చెక్‌పోస్టు వద్ద సివిల్ సప్లై, పోలీసులు కలిసి వాహనాల తనిఖీలు చేపట్టారు. హైదరాబాద్ నుంచి కర్ణాటక వెళ్తున్న కేఏ 56-7954 నంబర్ గల లారీని తనిఖీ చేయగా, అందులో రేషన్ బియ్యాన్ని గుర్తించారు. ఈ రేషన్ బియ్యాన్ని హైదరాబాద్, పటన్‌చెరు ప్రాంతంలో కర్ణాటకలోని హుమ్నుబాద్ తాలుకా పరిధిలోని సీతాళగిరికి చెందిన కపిల్, సంతోష్ కలిసి తక్కువ ధరకు బియ్యాన్ని కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయించేందుకు తరలిస్తున్నారు. లారీలో అక్రమంగా తరలిస్తున్న 278 క్వింటళ్ల రేషన్ బియ్యంతో పాటు లారీని స్వాధీనం చేసుకున్నారు. బియ్యం విలువ రూ.8,89,600 ఉంటుందని చిరాగ్‌పల్లి ఎస్సై రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. అక్రమంగా బియ్యం తరలిస్తున్న కపిల్, సంతోష్, లారీ డ్రైవర్ విశాల్‌ను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు.

రేషన్ బియ్యాన్ని పట్టుకున్న సివిల్ సప్లై అధికారులు, పోలీసులు

ప్రభుత్వ పాఠశాలలో బుక్స్ పంపిణీ

అమీన్‌పూర్, జూన్ 20 : ప్రతి ఒక్కరూ సేవ దృక్పథంతో ముందుకు సాగుతూ సామాజిక సమానత్వాన్ని సాధించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని సంఘమిత్ర సేవ సంఘం నిర్వాహకులు కోటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం సంఘమిత్ర సేవా సమితి ఆధ్వర్యంలో బీరంగూడలోని గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్లో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. సంఘమిత్ర సేవా సమితిలో చేరి ప్రజాసేవకు తోడ్పాటు అందించాలని కోరారు. సంఘ సేవకులు దాసు యాదవ్ సంఘమిత్ర సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో బుక్స్ పంపిణీ చేస్తున్న సంఘమిత్ర సభ్యులు

ఆలయ నిర్మాణానికి విరాళం

జిన్నారం, జూన్ 20 : జిన్నారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పోచమ్మ ఆలయాన్ని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులను కలిసి ఆలయ అభివృద్ధికి రూ. లక్ష చెక్కును విరాళంగా అందించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఆలయానికి ఒక చరిత్ర ఉంటుందని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర యువత నాయకులు వెంకటేశం గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు మంద రమేశ్, శ్రీకాంత్ గౌడ్, శ్రీధర్ గౌడ్, అంజిరెడ్డి, నిఖిల్ గౌడ్, వినేశ్, మహేశ్ యాదవ్, రాము, నర్సింగ్ రావు పాల్గొన్నారు.

ఉచిత ఆపరేషన్లను సద్వినియోగం చేసుకోవాలి

సంగారెడ్డి, జూన్ 20 : అంగవైకల్యం కలిగిన అభాగ్యులను అదుకొని ఉచితంగా ఆపరేషన్లు చేయడం సంతోషకరమని, దివ్యాంగులు, వృద్ధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య సూచించారు. శుక్రవారం పట్టణంలోని ప్రైవేట్ దవాఖాన సహారా డైరెక్టర్ మఠం శంకరయ్య ఆధ్వర్యంలో ఉచిత ఆపరేషన్‌లే చూసేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా అడివయ్య, మాణిక్ మాట్లాడారు. జిల్లా పాటు రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలోని దివ్యాంగులు ఉచితంగా ఆపరేషన్లు చేయడానికి దవాఖాన యాజమాన్యం అంగకరించిందన్నారు. దవాఖాన యాజమాన్యం బృందం సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంగారెడ్డి రెడ్ జట్టు ఘన విజయం

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 20 : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లాలోని గ్రామీణ క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నిర్వహిస్తున్న అండర్-19 ఇంట్రా డిస్ట్రిక్ట్ లీగ్ మ్యాచ్‌లో భాగంగా శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో సంగారెడ్డి రెడ్ జట్టు ఘన విజయం సాధించింది. కొండాపూర్ మండలం సీ కోనాపూర్‌లోని ఎంఏ క్రికెట్ మైదానంలో సంగారెడ్డి జిల్లా రెడ్ జట్టు, గ్రీన్ జట్ల మధ్య పోటీ జరిగింది. మొదట బ్యాటింగ్ చేసిన సంగారెడ్డి రెడ్ జట్టు నిర్ధారిత 45.2 ఓవర్లలో 253 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఈ జట్టులో విక్రమ్ 114 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన గ్రీన్ జట్టు కేవలం 36.2 ఓవర్లలో 146 పరుగులు చేసి అన్ని వికెట్లు కోల్పోయింది. దీంతో 107 పరుగుల తేడాతో రెడ్ జట్టు ఘన విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా విక్రమ్ నిలిచాడు. ఈ పోటీలను ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ అసోసియేన్ కార్యదర్శి రాజేందర్‌రెడ్డి పర్యవేక్షించారు. కాగా, రెండో మ్యాచ్ సిద్దిపేటలోని ప్రొఫెసర్ జయశంకర్ మినీ స్టేడియంలో పింక్, ఎల్లో జట్ల మధ్య పోటీ జరిగింది. ఈ మ్యాచ్‌లో ఎల్లో జట్టు 59 పరుగుల తేడాతో విజయం సాధించింది.

విజయం సాధించిన రెడ్ జట్టు

విత్తనాల పంపిణీ

లారీలో తెచ్చిన విత్తనాలను పంపిణీ చేస్తున్న సభ్యులు

కోహీర్, జూన్ 20 : మండలంలోని మద్రి, గురుజువాడ, గొటిగార్‌పల్లి, దిగ్వాల్ గ్రామాల రైతులకు సోయాబీన్ విత్తనాలను ఉచితంగా పంపిణీ చేశారు. శుక్రవారం దిగ్వాల్ గ్రామంలో నారింజ రైతు మిత్ర కంపెనీ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల రైతులకు 25కిలోల చొప్పున సోయాబీన్ విత్తనాలను అందజేశారు. ఉచిత విత్తనాల కోసం రైతులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

పార్క్ స్థలంలో రహదారి

అమీన్‌పూర్, జూన్ 20 : అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పీజేఆర్ కాలనీ మాధవపురి హిల్స్ కాలనీలో పార్కు స్థలంలో అక్రమంగా రహదారి నిర్మాణం చేపట్టడంతో శుక్రవారం మున్సిపల్ అధికారులు తొలిగించారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారి పవన్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాల్లో గానీ పార్కు స్థలాల్లో అక్రమంగా నిర్మాణాలు, రహదారులు చేపడితే సహించేది లేదని హెచ్చరించారు.

నల్